TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 60 శనివారం, మార్చి 28, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

### భద్రాద్రి రాముల వారి కల్యాణ మహోత్సవం

# హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం:**శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సతీసమేతంగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి .. సంప్రదాయం ప్రకారం సీతారాములకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. శ్రీరామనవమి రోజున పాలకులు పట్టువస్త్రాలు సమర్పించడం గోల్కొండ నవాబుల కాలం నుంచి ఆనవాయితీగా వస్తోంది. ఈ సంప్రదాయాన్ని గౌరవిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి సతీసమేతంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిం చారు.కేసీఆర్ తర్వాత తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి భద్రాచలం రాములవారి పట్ల తన భక్తిని చాటుకుం టున్నారు. ఆయన క్రమం తప్పకుండా ఏటా భద్రాచలంలో జరిగే సీతారాముల కళ్యాణానికి హాజరవుతున్నారు. గతంలోనూ సీఎంలు ఏటా శ్రీరామనవమికి భద్రాచలం వెళ్లేవారు. కానీ కేసీఆర్ మాత్రం రెండు పర్యాయాలు మాత్రమే స్వయంగా వెళ్లగలిగారు.కేసీఆర్ హయాంలో యాదగిరిగుట్టలోని లక్ష్మీనరసింహ ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. భద్రాచలం ఆలయాన్ని సైతం రూ.100 కోట్లతో అభివృద్ధి చేస్తామని కేసీఆర్ గతంలో హామీ ఇచ్చారు. అయితే ఆ మేరకు నిధులను విడుదల చేయలేదు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం రాముడి పట్ల తన భక్తిని చాటుకుంటున్నారు.మూడు దశల్లో భద్రాచలం ఆలయ విస్తరణ కోసం రూ.586 కోట్లతో ప్రణాళికలు రూపొందించారు. ఈ ప్రాజెక్టు తొలి దశలో భాగంగా రూ.351 కోట్లతో చేపట్టే పనులకు శ్రీరామనవమి రోజునే సీఎం శంకుస్థాపన చేశారు. కేసీఆర్ భద్రాచలం ఆలయానికి ప్రాధాన్యం ఇవ్వకపోవడానికి ఆయన కారణాలు ఆయనకు ఉండొచ్చు. అలాగే భద్రాచలం ఆలయ అభివృద్ధి కోసం పాటుపడటానికి రేవంత్ రెడ్డికి కూడా కారణాలు ఉన్నాయి. గత మూడు ఎన్నికల్లోనూ ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచింది. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం నియోజక వర్గంలో మాత్రమే గులాబీ పార్టీ గెలిచింది. 2018 ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్ హవా నడిచింది. అయితే ఆ ఎన్నికల్లోనూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేసీఆర్ పార్టీకి ఒక్క సీటే వచ్చింది. 2023 ఎన్నికల్లోనూ భద్రాచలంలో మాత్రమే బీఆర్ఎస్ గెలిచింది. అది కూడా స్వల్ప మెజార్టీతోనే. కొత్తగూడెంలో కాంగ్రెస్ మిత్రపక్షమైన సీపీఐ గెలవగా.. మిగతా అన్ని నియోజకవర్గాలు కాంగ్రెస్ ఖాతాలో చేరాయి.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాగా వేయడానికి కేసీఆర్ పార్టీ చేసిన ప్రయత్నాలేవి ఫలించలేదు. అదే సమయంలో ఈ జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతుగా నిలిచారు.

ఇప్పుడు రేవంత్ రెడ్డి భద్రాచలాన్ని అభివృద్ధి చేయడానికి ఇది కూడా ప్రధాన కారణమే. భద్రాచలాన్ని కేసీఆర్ నిర్లక్ష్యం చేస్తే.. రేవంత్ డెవలప్ చేస్తున్నాడనే పేరుతోపాటు.. కష్టసమయంలో అండగా నిలిచిన ప్రాంతం రుణం తీర్చుకుంటున్నాడనే ఖ్యాతి కూడా రేవంత్ సొంతం కానుంది. రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చిన మాటకు కట్టుబడి మరో రెండున్నరేళ్లలో భద్రాచలం రూపురేఖలను మార్చగలిగితే.. వచ్చే ఎన్నికల్లో అది కాంగ్రెస్ పార్టీకి అనుకూలించే అవకాశం ఉంది.

### కవిత కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు..

# ఏప్రిల్ 25న జెండా ఆవిష్కరణ





**నిజామాబాద్, మార్చి 27:** నూతన రాజకీయ పార్టీపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఓ మహిళగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు.తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను. ఈ మట్టి మంచిది. ఇక్కడి నుంచి తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అన్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో ఉన్నప్పుడు.. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయమన్నారు కవిత. రోజు ప్రజల అవస్థలు చూశామని వ్యాఖ్యానించారు. అందుకోసమే ఓ కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అందరూ మెచ్చేలా పార్టీ ఉంటుందని, సర్వోదయ తెలంగాణ రావాలని కవిత కాంక్షించారు.'మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జల జాప్యానికి నేనే కారణం అని అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

### ఇరాన్‌లో 1900 మందికి పైగా మృతి

**అమెరికా, ఇజ్రాయెల్:** ఇరాన్ యుద్ధం 28వ రోజుకు చేరుకుంది. ఇరు పక్షాలు చర్చలపై పట్టువిడవని వైఖరిని అవలంబిస్తుండటంతో యుద్ధం మరింత ముదిరేలా కనిపిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువును ఏప్రిల్ 6 వరకు పొడిగించారు. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధిని వెంటనే తెరిచి ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే, ఇరాన్ తన పట్టును మరింత బిగించి ఆ ప్రాంతాన్ని తన నియంత్రణలోకి తీసుకుంది. ఒకవైపు అమెరికా దాడులను ఆపినట్లు కనిపించినా, పశ్చిమాసియాకు భారీగా సైనికులను పంపుతోంది. ఇరాన్?కు మద్దతుగా ఉన్న గ్రూపులపై కూడా ఇజ్రాయెల్ విరుచుకపడుతోంది. హెజ్బుల్లా గ్రూపును అణిచివేసేందుకు ఇజ్రాయెల్ తన సైనిక బలగాలను దక్షిణ లెబనాన్‌లోకి భారీగా పంపుతోంది. ఇరాన్ కూడా ఇజ్రాయెల్?పై ప్రతిదాడులు చేస్తోంది.

### హైదరాబాద్‌లో ఘనంగా

# శ్రీరామ శోభాయాత్ర



**హైదరాబాద్ :** శ్రీరామనవమి సందర్భంగా హైదరాబాద్ నగరంలో శోభాయాత్ర భక్తుల కోలాహలం మధ్య కొనసాగుతోంది. సీతారాంబాగ్‌లో శ్రీరామ శోభాయాత్రను రాష్ట్ర గవర్నర్ శివప్ర తాప శుక్లా ప్రారంభించారు. వ్యాయామశాల వరకు శోభా యాత్ర కొనసాగనుంది. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు. ఎన్నో ఏళ్లుగా హైదరా బాద్ నగరంలో శ్రీరామ శోభాయాత్ర ఉత్సవం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. భారత సంస్కృతిలో రామాయణమనేది అతి విశిష్టమైనదని వెల్లడించారు. ఆదర్శ కుమారుడు, ఆదర్శ పురుషుడిగా శ్రీరాముడిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఐకమ త్యం, భక్తి భావనకు శోభాయాత్ర నిదర్శనంగా నిలుస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. 3000కు పైగా పోలీసులతో బందోబస్తు : శ్రీరా మనవమి పర్వదినం సందర్భంగా రాములోరి కల్యాణాలు, శోభాయాత్రలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా హైదారాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. నగర పరిధిలో 339 ప్రాంతాల్లో కార్యక్రమాలు జరుగు తున్నాయని ఆయన వెల్లడించారు. సీతారాంబాగ్ నుంచి సాగే శ్రీరామ శోభాయాత్రకు 3000కు పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా వివరించారు. అనుకొన్న సమయానికి శోభాయాత్ర పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టినట్లుగా తెలిపారు. శ్రీరామ శోభాయాత్ర శాంతియుతంగా ముగిసేలా ప్రజలు సహకరించాలని సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్లుగా ఆయన వివరించారు. అంతకుముందు నల్లకుంటలోని పాతరామాల యంలో ఆయన పూజలు నిర్వహించారు. 2010 నుంచి ప్రతి ఏటా శ్రీరామ శోభాయాత్ర : హైదరాబాద్ నగరంలో శ్రీరామ శోభాయాత్ర 2010లో ప్రారంభమైంది. అనతి కాలంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి ఏటా శోభాయాత్రను నిర్వహిస్తున్నారు. సీతారాం బాగ్ నుంచి హనుమాన్ జిమ్ వరకు సాగే ఈ వేడుకను భక్తులు క్రమశిక్షణతో, ప్రశాంతంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీసులు కోరారు. శ్రీరామనవమి శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఏర్పాట్లు చేశారు.

### పశ్చిమాసియా ఉద్రిక్తతలు సన్నద్ధత, ప్రణాళికలపై

# సీఎంలతో ప్రధాని మోదీ చర్చలు



**న్యూ ఢిల్లీ :**పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం ఐదో వారంలోకి ప్రవేశించిన నేపథ్యంలో దేశంలో ఇంధన, నిత్యావసర వస్తువుల సరఫరాకు ఆటంకం లేకుండా చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాల సీఎంలతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చితి మధ్య దేశీయ ఇంధన భద్రతను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశం జరుగుతోంది. నిత్యావసర వస్తువుల సరఫరాకు విఘాతం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రజల అవసరాలను తీర్చడంలో టీమ్ ఇండియాగా కలిసికట్టుగా పోరాడాలని ప్రధాని మోదీ ఇప్పటికే సూచించారు. ఈ సంక్షోభం దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని ప్రధాని హెచ్చరిం చారు.ప్రధాని వీడియో కాన్ఫరెన్స్‌కు దూరంగా ఎన్నికలు జరిగే రాష్ట్రాల సీఎంలుఈ క్రమంలో కొవిడ్-19 తరహాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రధాని మోదీ ఈ సమావేశంలో వివరించను న్నారు. సమష్టి కృషితో పనిచేసి ప్రస్తుతం నెలకొన్న సవాళ్లను అధిగమించేలా ప్రధాని దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సంక్షోభ సమయంలో ఆర్థిక వ్యవస్థను సుస్థిరంగా ఉంచేందుకు రాష్ట్రాలు ఇచ్చే సూచనల ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని కేంద్రం తెలిపింది. తమిళనాడు, బంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరిలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఆయా రాష్ట్రాల సీఎంలకు బదులు సీఎస్‌లు సమావేశంలో పాల్గొన్నారు.

### పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్

# సుంకాలు తగ్గింపు



**అమరావతి:** భారత దేశంలో పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్ర ప్రభుత్వం భారీగా తగ్గించడంపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సామాన్యులపై భారం పడుకుండా ఎన్డీయే సర్కార్ నిర్ణయం తీసుకుందని ప్రశంసలు కురిపించారు. 'పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను భారీగా తగ్గించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు. సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం పడకుండా ప్రధాని మోదీ తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయం.పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను లీటర్‌కు రూ.10 తగ్గించారు. డీజిల్‌పై పూర్తిగా రద్దు చేశారు. ప్రజలకు ఉపశమనం కలిగించేలా తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే మరోసారి నిరూపించుకుంది. దేశంలో ఇంధన కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకు ంటున్నారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం నుంచి ప్రజలకు ఊరటనిస్తూ ఇంధన ధరలు పెరగకుండా భారీగా ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించారు. అందుకు ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు' అంటూ లోకేశ్ ప్రశంసించారు.

కాగా, శుక్రవారం నాడు పెట్రోల్, డీజిల్ రెండింటిపై లీటరుకు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. ఈ మ ఆదేశాలు జారీ చేసింది. నూతన పన్నుల ప్రకారం పెట్రోల్‌పై లీటరుకు రూ.3లు తగ్గగా, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం సున్నాగా మారింది.

### మార్కాపురం బస్సు ప్రమాదం.మృతుల కుటుంబాలకు

# రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా



**మార్కాపురం జిల్లా:** రాయవరం సమీపంలో జరిగిన భీకర బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే స్పందించింది. ఈ ఘోర ప్రమాద ఘటనపై రాష్ట్ర క్యాబినెట్ సమావే శంలో సుదీర్ఘంగా చర్చించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల మంత్రుల ందరూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.బాధిత కుటుంబాలను ఆదుకునేం దుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 2 లక్షల చొప్పున పరిహారం అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నిధులను వీలైనంత త్వరగా బాధిత కుటుంబాలకు చేరవేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.కేవలం ఆర్థిక సాయమే కాకుం డా, ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. క్షతగాత్రుల పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిం చాలని సంబంధిత మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. వైద్యులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, బాధితులకు ఎలాంటి లోటు రాకుండా చూడాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

# దేశ రక్షణలో మరో ముందడుగు



**న్యూ ఢిల్లీ :**భారతదేశం రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసుకొనే దిశగా కీలక ముందడుగు పడింది. ఆధునిక పరిస్థితులకు తగ్గట్టుగా సైనిక అవసరాల కోసం భారీగా యుద్ధ విమానాల కొనుగోలుకు డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (ణూజ) ఆమోదం తెలిపింది. రూ.2.38 లక్షల కోట్లతో యుద్ధ విమానాలను కొనేందుకు రక్షణ శాఖకు అనుమతి లభించింది. ఈ విషయాన్ని శుక్రవారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ (ఎక్స్ వేదికగా వెల్లడించారు.ఆధునిక కాలానికి తగ్గట్టుగా భారత దేశ సైనిక శక్తిని, తెగువను దుర్భేద్యంగా మార్చుకునే దిశగా మరో అడుగు పడింది. డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ శుక్రవారం రూ.2.38 లక్షల కోట్ల యుద్ధ విమానాల కొనుగోలుకు ఆమోదం తెలిపింది.

# శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

**శేర్లింగంపల్లి మన మహతి న్యూస్ మార్చి 27**
శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి శంకర్‌నగర్,వేమన కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ భవానీపురం ఎస్వీఎస్ అవాస, దీప్తి శ్రీనగర్, సాయి నగర్, ఎంఐజీ బీహెచ్‌ఈఎల్ మరియు నల్లగండ్ల ప్రాంతాల్లోని దేవాలయాల్లో కాలనీల్లో ఏర్పాటు చేసిన శ్రీరామ నవమి ప్రత్యేక పూజలు,కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నారు..ఈ సందర్భంగా భక్తులకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలుపుతూ,ఆ శ్రీరాముని ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు..పర్యటనలో భాగంగా స్థానిక ప్రజలతో ముచ్చటించిన ఆమె, కాలనీల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు..కాలనీల సమగ్ర అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రజల



సమస్యల పరిష్కారంలో ముందుంటానని హామీ ఇచ్చారు.. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల



సభ్యులు,మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# సబ్బు కలం

తెలంగాణ రాష్ట్రంలో సు ప్రసిద్ధ దర్శనీయ ప్రదేశం నేలకొండపల్లి గ్రామం.
ఇక్కడ ఉన్న బౌద్ధ స్థూపాలు ఈ ప్రదేశానికి విశేషమైన పేరు రావడానికి కారణం.
ప్రపంచం నలుమూలల నుండి విచ్చేసిన బౌద్ధ మత ఆరాధకులు ఇక్కడ ధ్యానం చేసుకునేందుకు వీలుగా ఈ ప్రదేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారు.సమీపంలో పెద్ద చెరువును తవ్వడం (ఈ చెరువు కు బాలసముద్రం అని పేరు) కూడా జరిగింది.చాణుక్య రాజులు ఈ చోటును దర్శించినట్లు గా ఆధారాలు ఉన్నాయి.క్రీస్తుశకం 2 వ శతాబ్దం లో ఇక్కడ స్తూపాలు నిర్మించినట్లుగా చారిత్రాత్మకంగా ఆనవాలు లభించాయి.ఈ స్థూప ప్రదేశం 8 ఎకరాలు ఉన్నట్లు గా గుర్తించారు.ఈ గ్రామం ఖమ్మం పట్టణానికి 21 కి.మీ దూరం లో ఉంటుంది.శాతవాహన రాజుల నాడు వాడిన నాణేలు సైతం ఈ చోట దొరకడం జరిగింది.క్రీస్తుశకం 2 వ శతాబ్దం లో ఈ ప్రదేశాన్ని దర్శించిన ప్రఖ్యాత చరిత్రకారుడు టోలెమీ తన ఖగోళ రచనల పుస్తకంలో ఈ నేలకొండపల్లి ప్రాంతం గురించి రాయడం జరిగింది.దక్షిణ భారతావనిలో ప్రసిద్ధి బౌద్ధ పుణ్యక్షేత్రం గా విరాజిల్లుతున్న ఈ చోటును చైనా,జపాన్ దేశ పర్యాటకులు విశేషంగా దర్శించుకుంటున్నారు.పురావస్తు శాఖ జరిపిన తవ్వకాల్లో బౌద్ధ విగ్రహాలు,మట్టి పాత్రలు, నాణేలు అనేకం లభించడంతో ఈ నేలకొండపల్లి గ్రామం ప్రత్యేకత ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం గుర్తించి ఈ ప్రాంత అభివృద్ధికి,బౌద్ధారామం అభ్యున్నతికి కృషి చేస్తుండడం తో నేడు గ్రామం పేరు దేశమంతటా మారుమ్రోగుతుంది. **రచన**



**: సబ్బు నాగయ్య ప్రజా కవి (రాజుపేట)చరవాణి : 9573996828**

# కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎల్లని శివ ప్రసాద్ గౌడ్‌లిఘన విజయం







**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ మార్చ్ 27**
కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో గురువారం (మార్చి 26న) నిర్వహించిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎల్లని శివ ప్రసాద్ గౌడ్ జాయింట్ సెక్రటరీగా భారీ మెజారిటీతో విజయం సాధించారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికల్లో ఆయన తన ప్రత్యర్థిపై స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించి పదవిని కైవసం చేసుకున్నారు.విజయం అనంతరం తోటి న్యాయవాదులు శివ ప్రసాద్ గౌడ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శివ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన ప్రతి న్యాయవాదికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.న్యాయవాదులు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను.బార్ అసోసియేషన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను.న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతనిస్తూ, నా కర్తవ్యాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిస్తాను, అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, మిత్రులు మరియు అభిమానులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల వరంగల్ క్రాస్ రోడ్ నందు శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు జరిగిన శ్రీరామనవమి కళ్యాణోత్సవ వేడుకలు



**ఏదులాపురం :** పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గారు మరియు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పోకబత్తిని అనిత గారు , 29వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఉమా వెంకటేశ్వర్లు గారు , కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి గారు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ గారు, మున్సిపల్ నాయకులు వెంపటి రవి గారు, శ్రీమతి కొట్టం శిరీష రంజిత్ రెడ్డి గారు మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# తంగేళ్ల బీడులో అక్రమ గుడి కట్టడంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి - ప్రతిపక్ష ప్రజాపక్ష సామాజికవేత్త మెహర్ బాబా

**- అక్రమ కట్టడాన్ని నిలిపి గత కట్టడాన్ని కూల్చి వేసి!**
**- ఆ ప్రదేశంలో ఆ ఏరియా ప్రజలకు కమ్యూనిటీ హాల్!**
**- వారి పిల్లల భవిష్యత్తుకు ఎల్ కేజీ టు 5-వ తరగతి ఎలిమెంటరీ స్కూలు నిర్మించాలి!**
**- లేదంటే తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తాను!**
**- హెచ్చరించిన ప్రతిపక్ష-ప్రజాపక్ష-సామాజికవేత్త మెహర్ బాబా!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,మార్చి. 28**
తిరువూరు పట్టణంలో తంగిళ్ళ బీడు లో గుడి కట్టడం పేరుతో ఒక స్థలాన్ని కూడా ఒకరికి దోచి పెట్టిన టిడిపి నాయకులు కట్టడం పేరుతో భారీ విరాళాలు తీసుకున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. 2016.వ సంవత్సరంలోనే ఈ అక్రమ కట్టడంపై అధికారులు ఫిర్యాదు చేసిన సందర్భాలు లేకపోలేదు. 100,కట్టలు సిమెంటు ఇచ్చిన దాతలు మీపై గతంలో అక్రమ ఆస్తుల ఆరోపణ లేకపోలేదు మీకు చేతనైతే మీకు ఉన్న భూముల్లో దేవుడు గుడికి స్థలము ఇచ్చి పూర్తిగా మీరే దగ్గరుండి కట్టించండి ఎవరికి అభ్యంతరం లేదు కానీ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన భూములను తెలుగుదేశం పార్టీ వారు దోచుకొని ఆ ఏరియాలో మూడు వర్గాల ప్రజలు ఉంటే హిందూ,ముస్లిం,క్రైస్తవులు ఉంటే క్రైస్తవులు,ముస్లింలు వారి సొంత డబ్బులతో మసీదులను,చర్చలను, నిర్మించుకున్నారు కానీ తెలుగుదేశం పార్టీ వారు ఆ ఏరియా ప్రజల అనుమతులు, తీర్మానాలు,లేకుండా అక్రమ కట్టడాలు కడుతుంటే వారికి సహకరించడం అక్రమాలకు సహకరించిన వారవుతారు మరలా మీరు ధర్మకర్తలు అంటున్నారు ఇదేనా మీ ధర్మం?ఇదేనా మీ న్యాయం?ప్రభుత్వం పేదవారి కుటుంబాలకు ఆసరాగా ఇచ్చిన భూములలో అక్రమ కట్టడాలు కడుతుంటే సహకరించడమా మీ ధర్మం?అని ప్రశ్నించిన ప్రతిపక్ష,ప్రజాపక్ష సామాజిక వేత మెహర్ బాబా ఈ విషయంపై ప్రభుత్వము ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేసి గతంలో కట్టిన అక్రమ కట్టడాన్ని కూల్చి ఆ స్థలములో ఆ ఏరియా ప్రజలకు కమ్యూనిటీ హాల్ మరియు వారి పిల్లలకు ఎల్కేజీ నుండి 5.వ తరగతి వరకు ఎలమెట్రీ స్కూల్ కట్టే విధంగా ప్రభుత్వము హామీ ఇవ్వాలని లేకుంటే తిరువూరు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసనలు చేపడతానని హెచ్చరించిన ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజికవేత, మెహర్ బాబా

## తిరువూరు పట్టణంలో శ్రీ రామలింగేశ్వర స్వామిదేవస్థానం లో ఘనముగా శ్రీరామనవమి వేడుకలు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,మార్చి. 28**
తిరువూరు పట్టణంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు పానకం,పులిహోర,మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జంగాల మురళీ,మాజీ కౌన్సిలర్ నాళ్ళా సురేంద్ర, దోసపాటి రవికుమార్,బొడ్డు శ్రీను మరియు ఆర్యవైశ్య ప్రముఖులు దేవస్థానం పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం మరియు. చలివేంద్రం ప్రారంభం.

**మన మహతి. న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం మక్తల్ పట్టణం లో తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యం లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జనమదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం మరియు చలివేంద్రం ప్రారంభిచడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య హాజరు అయ్యారు ఆయన మాట్లాడాలుతూ ఎండలు మండిపోతున్నాయి. వేసవి తీవ్రత దృష్ట్యా, బాటసారుల దాహం తీర్చడం కంటే మించిన సేవ మరొకటి లేదు. అందుకే,జనసేన పార్టీ ఆధ్వర్యంలో, మన మక్తల్ పట్టణంలోని ఈ పవిత్రమైన శ్రీ కన్యకా పరమేశ్వరి చౌరస్తా వద్ద, మణికంఠ హాస్పిటల్ సమీపంలో ఈ చలివేంద్రాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు డాక్టర్ మణికంఠ గౌడ్ పార్టీ పరంగా నే కాకుండ సామాజిక సేవలో చురుకుగా ఉంటారు ఆయనను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను అని ఆయన అన్నారు మరియు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ జనసేన అంటే కేవలం రాజకీయం మాత్రమే కాదు... జనసేన



అంటే ఒక సామాజిక బాధ్యత. మన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయం ప్రకారం, కష్టాల్లో ఉన్న వారికి తోడుగా నిలవడమే మన లక్ష్యం. ఈ చలివేంద్రం ద్వారా ఇక్కడికి వచ్చే ప్రయాణికులు, కార్మికులు మరియు సామాన్య ప్రజల దాహాన్ని తీర్చగలిగితే అది మనకు దక్కే పెద్ద గౌరవం.ఒక వైపు మన మెగా రక్తదాన శిబిరాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నాము, మరోవైపు ప్రజల ప్రాథమిక అవసరమైన నీటిని అందించే ఈ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్నాము. ఈ రెండు కార్యక్రమాలు మన సేవా గుణానికి నిదర్శనం.ఈ కార్యక్రమం లో దాదాపు 100 కు పైగా రక్తదానం చేశారు "ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంలో సహకరించిన ప్రతి ఒక్క జనసైనికుడికి, ముఖ్యంగా ఈ ప్రాంతంలో మాకు మద్దతుగా నిలిచిన మిత్రులకు నా ధన్యవాదాలు. రాబోయే వేసవి కాలమంతా ఈ చలివేంద్రాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమం లో మక్తల్ బిజెపి నాయకులు కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి మక్తల్ కౌన్సిలర్ పీకే నరసింహ మరియు బూత్పూర్ మాజీ సర్పంచ్ కురువ హనుమంతు మరియు మక్తల్ నారాయణపేట మరియు కొడంగల్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు

## పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనముగా శ్రీరామనవమి పండుగ వేడుకలు



**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.28** పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం మరియు రాజుపేట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి.ఏ.పీ ఆర్గానిక్ సర్టిఫికెట్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వానికి శ్రీ రాముడుని ఆశీస్సులు ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆ శ్రీరాముడిని వేడుకున్నారు.సీఎం చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజల కోసం చేస్తున్న అన్ని కార్యాల్లో ఎల్లప్పుడూ తోడు ఉండాలని వారు కోరుకున్నారు.రాష్ట్ర ప్రజల పైన మరియు రాష్ట్ర ప్రభుత్వం పైన ఆ శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు మాజీ కౌన్సిలర్లు కార్పొరేషన్ డైరెక్టర్లు వివిధ హోదాలో ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## కనులపండుగగా జరిగిన సీతారాముల కల్యాణం లో - సతీ సమితముగా పాల్గొన్నా శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఇబ్రహీంపట్నం న్యూస్,మార్చి.28**



ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలు కనులపండువగా జరుగుతున్నా యి. పశ్చిమ ఇబ్రహీంపట్నం,ఫెర్రీ ఏరియాల్లో రామాలయాల్లో నిర్వహించిన సీతారామ స్వామి కల్యాణ మహోత్సవ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వారి సతీమణి శిరీష శుక్రవారం పాల్గొన్నారు. సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి, దేవతామూర్తులను దర్శించుకున్నారు. ఆయా దేవస్థానాల్లో వేద పండితుల మంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ సీతారాముల కల్యాణాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలను అర్చకులు వేసి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ వేడుకల్ని భక్తులతో పాటు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ముందుగా అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. సీతారామస్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బిజ్వార్ లో అంగరంగ వైభవంగా రాములోరి రథోత్సవం..




**మన మహతి. న్యూస్. ప్రతినిధి.నారాయణపేట జిల్లా** ఉట్కూరు. మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని శుక్రవారం రాములోరి రథోత్సవాన్ని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం నుంచి వివేకానంద చౌరస్తారకు, వివేకానంద చౌరస్తా నుంచి శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం వరకు శ్రీ సీత,రామ,లక్ష్మణ,ఆంజనేయ సమేతంగా ఉత్సవ విగ్రహాలను పూజారులు రవికుమార్ జోషి,నాగరాచారి జోషి, నరసింహ చారి జోషి వేణుగోపాల చారి జోషి రథోత్సవం పై ఉంచి ఊరేగింపు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ఏఎస్ఐ సంజీవయ్య,హెడ్ కానిస్టేబుల్ రమేష్ లు బందోబస్తు నిర్వహించారు. అంతకు ముందు రామాలయంలో సీతారామ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం కాటశీ అశోక్ గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లంపల్లి అంజయ్య,వార్డు సభ్యులు ఎన్. రాఘవేందర్,గుడిసె రాజు,పోలీస్ చెన్నారెడ్డి,మల్లయ్యల వెంకటేష్ గౌడ్,గ్రామ పెద్దలు చాకలి వెంకటప్ప, సుధాకర్ రెడ్డి,దొరోల్ల కృష్ణయ్య,ఆంజనేయులు గౌడ్,భూపాల్ రెడ్డి,రాజప్ప,ఉప్పు ఆంజనేయులు,గుంతలి కురుమప్ప,సి.రమేష్,భాస్కర్ రెడ్డి,గోవింద్ రాజ్,చీర్ల రవి,రామలింగయ్య,నిమ్మకాయల హనుమంతు, ఎన్.తిరుపతి, శివకుమార్,రాజా గౌడ్,మహేష్ గౌడ్,హెచ్ నరసింహ,జి మాధవరెడ్డి,జుట్టు భీమేష్,సపటి చిన్న నరసింహ తోపాటు గ్రామ భక్తులు,పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఆహ్వానం.



**సంగారెడ్డి, మార్చ్ 27,మన మహతి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు సమాజ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహిళల సాధికారత, సామాజిక అభివృద్ధి దిశగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు, సదాశివపేట తాలూకా అధ్యక్షులు పట్లల్లో మల్లికార్జున్, ఎడ్ల బజార్ వీరశైవ సమాజపు అధ్యక్షుడు గంధిగా రాజు తదితరులు పాల్గొని కార్యక్రమ ఏర్పాట్లపై చర్చించారు. మహిళల పురోగతికి దోహదపడే విధంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## సంగారెడ్డి జిల్లా ద్వారా అక్రమ రవాణకు అడ్డుకట్టా.

**జిల్లా ఎస్పీ ఆదేశానుసారం జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు.**

**సంగారెడ్డి, మార్చ్ 27,మన మహతి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా నుండి ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన వాహనాల తనిఖీలు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారి ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారులు, చెక్‌పోస్టులు మరియు సున్నిత ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ తనిఖీలలో అనుమానాస్పద వాహనాలను పూర్తిగా తనిఖీ చేయడం జరుగుతుంది. మద్యం, గంజాయి, పేలుడు పదార్థాలు, అక్రమ ఆయుధాలు మరియు ఇతర నిషేధిత వస్తువుల రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుంది జిల్లా ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే




సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించడం జరుగుతుంది. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు ఇలాంటి





తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

## సదాశివపేటలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.



**సంగారెడ్డి, మార్చ్ 27, మన మహతి న్యూస్ :** శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సదాశివపేట పట్టణంలో నిర్వహించిన వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డోలారోహనం కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని, సాంప్రదాయ పద్ధతుల్లో శ్రీ సీతారాములకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో జరిగిన పూజా



కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొని వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు. శ్రీరాముని దర్శించుకుని జిల్లా ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ వాతావరణం భక్తుల "జై శ్రీరామ్" నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, శ్రీరామనవమి భారతీయ సంస్కృతికి ప్రతీక అని, ధర్మం, న్యాయం, సత్యానికి శ్రీరాముడు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజలు శ్రీరాముడి ఆచారాలను అనుసరించి సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కమనీయం.... సర్వాత్రి సర్వారం రాములోరి కళ్యాణం..

**- సాంప్రదాయ బద్ధంగా కళ్యాణ తంతు**









**మన మహతి న్యూస్ సుజాత నగర్**

ఆకాశమంత పందిరి...!
భూదేవంత మండపం...!
వేదగోష పరిమళాలు...!
జయ జయ ద్వానాలు...!
ఇది..భద్రగిరినా...!?
దక్షిణఅయోధ్యపురినా...!?
అంటూ...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సర్వారం గ్రామంలోని రామాలయంలో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య అతి వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడుతూ, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో కళ్యాణాన్ని దర్శించుకొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా, రామనామస్మరణతో ఆలయం మార్మోగింది. అనంతరం భక్తులు రాములోరిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, సర్పంచ్, వార్డ్ మెంబర్లు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు, రామ భక్తులు,స్థానిక ప్రజలు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. మొత్తం కార్యక్రమం భక్తి, సంప్రదాయం, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

## సంగారెడ్డిలో వైభవంగా సీతారాముల కళ్యాణం

**- సీతారాములకు 2కిలోల 250 గ్రాముల బంగారు ఆభరణాలతో అలంకరణ**

**- 10కిలోల వెండితో ఆదిశేషుడు, కళ్యాణ పీటను చేయించిన జగ్గారెడ్డి**

**- కళ్యాణ వేడుకలో 3 క్వింటాళ్ల మేలిమి ముత్యాల తలంబ్రాలు సమర్పణ. అనంతరం భక్తులకు పంపిణీ**

**- పార్టిసిపేటెడ్ ఇన్ ది గిఫ్ట్ అఫ్ 2 కేజీ 250 గ్రామ్స్ అఫ్ గోల్డ్ తో సీతారాం**

**- భక్తులతో కిక్కిరిసిన సంగారెడ్డి రామ్ మందిర్**











**సంగారెడ్డి, మార్చ్ 27,మన మహతి న్యూస్ :** సంగారెడ్డి లోని రామ్ నగర్ రామ్ మందిర్ లో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సీతారాముల కళ్యాణం కన్నుల పండువగ జరిగింది. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకకు ఘనమైన ఏర్పాట్లు చేశారు. కళ్యాణ మహోత్సవం కొరకు తాను స్వయంగా చేయించిన 2 కిలోల 250 గ్రాముల బంగారు ఆభరణాలను తన ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయం వద్దకు వచ్చారు. ఉదయం సీతా సమేత శ్రీరామచంద్రుడి విగ్రహాలకు అలంకరింప చేశారు. స్వర్ణాభరణాలతో ఆధ్యాత్మికత ఉట్టిపడుతున్న సీతారామ చంద్రులను చూసి భక్తులు తన్మయత్వం చెందారు. తెల్లవారుజామున 5 గంటల నుంచి అర్ధరాత్రి వరకు రామ్ మందిర్ లో భక్తుల రద్దీ కిక్కిరిసింది. భక్తులందరికీ తీర్థం ప్రసాదాలను అందించారు.


**వైభవంగా కళ్యాణ వేడుక...**

రంగంపేట పీఠాధిపతులు పూజ్యశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి పర్యవేక్షణలో జ్యోతిర్వాస్తు విద్యాపీఠం పీఠాధిపతి శ్రీ మహేశ్వర సిద్ధాంతి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. వేదమంత్రోచ్చారణలు, డప్పు చప్పుళ్ళ నడుమ భక్తుల అందరి సమక్షంలో కళ్యాణ మంత్రాలు మార్మోగాయి. కళ్యాణ వేడుకలు పుస్తెలతాడు కట్టే సమయంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. జగ్గారెడ్డి సమర్పించిన 3 క్వింటాళ్ల ముత్యాల తలంబ్రాలతో అంగరంగ వైభవంగా కళ్యాణ వేడుకలు జరిపించారు. అనంతరం ముత్యాల తలంబ్రాలను మహేశ్వర సిద్ధాంతి చేతులమీదుగా భక్తులకు పంపిణీ చేశారు. ఈ కళ్యాణ వేడుకలో జగ్గారెడ్డి తో పాటు ఆయన భార్య టిజిఐఐసి చైర్పర్సన్ నిర్మల, కూతురు జయ రెడ్డి, అల్లుడు గుణ చైతన్యకొడుకు భరత్ సాయిరెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

**జగ్గారెడ్డి సమర్పించిన కానుకలు ఇవే.**

సీతారాముల వారికి 2 కిలోల 250 గ్రాముల బంగారం తో కర్ణాభరనాలతో కూడిన కిరీటాలు, కంటాభరణాలు, వడ్డానాలు, పద్మ పాదాలు, ధనస్సు, బాణం, యజ్ఞోపవేతం, నయనాలు , తిలకాలు, ముక్కు పోగు, శంకు చక్రాలు, అమ్మవారికి మంగళ సూత్రం , అమ్మవారికి కమల హస్తం, శ్రీ రాముల వారికి శరం తో కూడిన హస్తం తో పాటు10 కిలోల వెండి తో ఆదిశేషుడు, వెండి కళ్యాణ పీటను జగ్గారెడ్డి సమర్పించారు. అంతకు ముందు తన ఇంట్లో ఆభరణాలకు పూజలు చేసి ఊరేగింపుగా ఆలయానికి బయలుదేరి వచ్చారు.

# రాష్ట్రంలో ముదురుతున్న ఎండలు - పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌జారీ



**హైదరాబాద్:** ఉపరితల ద్రోణి ప్రభావం కారణంగా గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురవడంలో గరిష్ఠ ఉష్ణోగ్రతల నుంచి కాస్త ఉపశమనం లభించినా, మళ్లీ రెండు రోజుల నుంచి భానుడు భగభగమంటున్నాడు. పలు ప్రాంతాల్లో ఎండతో పాటు ఉక్కపోత కూడా పోస్తోంది. ఎండల తీవ్రతపెలోని భారత వాతావరణ కేంద్రం (ఐఎమ్?డీ) పలు జిల్లాల్లో ఆరెంజ్?, ఎల్లో అలర్ట్?లు జారీ చేసింది. ప్రధానంగా ఉత్తర, దక్షిణ తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. అయితే, కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో పాటు తేలిక పాటి వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలియజేశారు. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్? : రెండు, మూడు రోజుల నుంచి భానుడి ప్రతాపంతో రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. సాధారణం కంటే ఒకటి నుంచి రెండు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. ప్రధానంగా ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలో ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఆదిలాబాద్?, కుమురం భీం ఆసిఫాబాద్?, మంచిర్యాల జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని, దీంతో ఆయా ప్రాంతాలకు అధికారులు ఆరెంజ్? అలర్ట్? హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్? ప్రకటించారు. ఈ ప్రాంతాల్లో 36 నుంచి 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉమ్మడి మహబూబ్?నగర్? జిల్లాలోనూ : శనివారం నుంచి ఉత్తర తెలంగాణతో పాటు దక్షిణ తెలంగాణలోనూ క్రమంగా ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎండలు దంచికొట్టే వీలుందని హెచ్చరించారు. దీంతో వికారాబాద్, నారాయణపేట, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, వనపర్తి, సంగారెడ్డి జిల్లాల్లో కూడా 41 నుంచి 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావొచ్చని, ఈ ప్రాంతాలకు వాతావరణ శాఖ ఆరెంజ్? అలర్ట్ జారీ చేసింది. మిగిలిన ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్? ప్రకటించింది. "రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పగటి పూట ఉక్కపోత వాతావరణం నెలకొనవచ్చు. ఫలితంగా సాయంత్రం వేళ క్యుములోనింబస్ అనే మేఘాలు ఏర్పడి తేలికపాటి జల్లులు కూడా కురుస్తాయని అంచనా వేస్తున్నాం. ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల మేర ఈదురు గాలులు కూడా వీచే అవకాశముంది" - ధర్మరాజు, హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారిఅప్రమత్తంగా ఉండాలి : ఈ నెల 28 నుంచి రాష్ట్రంలో క్రమంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని దీంతో ఉక్కపోతతో అసౌకర్యమైన వాతావరణం ఏర్పడుతుందని ఐఎమ్?డీ అధికారులు తెలియజేస్తున్నారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలతో భూ ఉపరితలం వేడెక్కడంతో గాలి తేలికపడి సుడిగాలులు వీయడం, దట్టమైన మేఘాలు ఏర్పడి ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడే అవకాశముందని చెబుతున్నారు. పిడుగు అనేది మేఘాలు ఒకదానిని ఒకటి ఢీ కొన్నప్పుడు పుట్టే అధిక విద్యుత్?శక్తి అని, ఎత్తైన చెట్లు, విద్యుత్ స్తంభాలు పిడుగును ఆకర్షించే అవకాశముందని వివరించారు. అందుకే ఈ సమయంలో ప్రజలు ఎత్తైన ప్రదేశాల్లో, చెట్ల కింద, కరెంట్? పోల్స్ దగ్గర ఉంటే పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. ఈ సందర్భాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# కార్మికుల తొలగింపు, పనిగంటల కుదింపు - భాగ్యనగరంలో కొనసాగుతున్న మూసివేతలు




పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంలో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి అంశంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఈ కారణంగా ఆయిల్ ధరలు పెరుగుదల, గ్యాస్, సీఎన్జీ కొరతతో అనేక వర్గాలు పరోక్షంగా నష్టపోతున్నాయి. గ్యాస్? ఆధారిత పరిశ్రమలు, హోటళ్లు, బేకరీలు, కర్రీపాయింట్లు, ఇతర వృత్తులు మూసివేసే పరిస్థితులు వచ్చాయి. అనేక చోట్ల గ్యాస్? ఖర్చును వినియోగదారులపైనే మోపాల్సిన పరిస్థితి వచ్చింది. కార్మికులకు చేతి నిండా పని కల్పించలేకపోవడం, లక్ష్యం మేర ఉత్పత్తి చేపట్టలేకపోవడంతో కుటీర పరిశ్రమలు కుదేలవుతున్నాయివాణిజ్య సిలిండర్ వాస్తవ ధరకు రెండు మూడు రెట్లు అదనంగా పెట్టినా ఎక్కడా దొరకడం లేదని హోటల్ యజమానులు వాపోతున్నారు. మౌలిక వసతుల నిర్మాణం, రోడ్లు, ప్రాజెక్టులు వంటి పనులు చేసే పెద్ద సంస్థలపై 5 నుంచి 6 శాతం అదనపు భారం ఉంటుందని కొందరు అంచనా వేస్తున్నారు. అయితే బల్క్‌గా డీజిల్ కొనేవారికి 20 శాతం వరకు అదనపు భారం పడుతోందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. మూతపడుతున్న సమోసా, మిఠాయిల కేంద్రాలు : ఇద్దరి నుంచి ఐదుగురికి పనికల్పించే కేంద్రాలు నగరంలో పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఆర్టీసీ క్రాస్?రోడ్, పంజాగుట్ట, బేగంపేట, పాతబస్తీ, కూకట్‌పల్లి, నాంపల్లి, దిల్‌సుఖ్‌నగర్, అమీర్‌పేట, బంజారాహిల్స్ సికింద్రాబాద్?, తార్నాక, లక్డీకాపూల్? ప్రాంతాల్లో ఒక్కోచోట వందల్లో ఉన్నాయి. వీటిలో సుమారు పావు భాగం వరకు మూతపడగా మిగతావి వినియోగం, అధిక ధరకు కొనుగోళ్ల కారణంగా వస్తువుల ఉత్పత్తి ధరలు పెరుగుతున్నాయి. మిఠాయిలపై పదిశాతం ధరలు పెంచినట్లు అనేక చోట్ల దుకాణ యజమానులు బోర్డులు పెడుతున్నారు. బేకరీ, సమోసా, పానిపూరీ, మిర్చి బండ్లు, ఛాట్ తదితర పదార్థాలు తయారు చేసే కేంద్రాల్లో ప్రతి ఉత్పత్తిపై కనీసం రూ. 10 మొత్తాన్ని పెంచారు. "మా హోటల్‌లో రోజుకు మూడువాణిజ్య సిలిండర్లు వినయోగిస్తాం. ఇప్పుడు మూడు రోజులకు ఒక్కటి కూడా లభించడం లేదు. కట్టెలపొయ్యి పెట్టి హోటల్‌లో వంటకాలు చేస్తున్నాం. ఎక్కువ వేడి అవసరమయ్యే ఆయిల్? ఫ్రై వంటకాలైన వడ, పూరీ నిలిపివేశాం. ప్లేట్?పై రూ. 5 పెంచాం." - హోటల్‌నిర్వాహకులు, ఆనంద్‌నగర్ బిహార్, రాజస్థాన్, ఝార్ఖండ్ తదితర రాష్ట్రాల నుంచి అనేక మంది కార్మికులు నగరంలోని ఎక్కువగా మిఠాయిల తయారీ, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, సమోసా, మిర్చి షాపుల్లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. గ్యాస్? కొరత రావడంతో ముగ్గురు పని చేయాల్సిన ప్రాంతలో ఒక్కరిని మాత్రమే పనికి పిలుస్తున్నారు. లేదంటే ఉదయం ఒకరు, మధ్యాహ్నం ఒకరు, రాత్రికి ఒకరు రావాలని చెబుతున్నారు. వేతనం కూడా సగం కోతపెడుతున్నారని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎన్?జీ ఆటోల బారులు : కంప్రెస్ట్ నేచురల్ గ్యాస్ ()తో నడిచే ఆటోలు గ్యాస్ కొరత సమస్యను ఎదుర్కొంటున్నాయి. హైదరాబాద్?లో 52 వేల సీఎన్జీ ఆటోలు ఉన్నాయి. వీటిని నింపేందుకు 90 వరకు గ్యాస్? పంపులు ఉన్నాయి. వారం రోజులుగా డిమాండ్? మేరకు సరఫరా లేదు. దీంతో పంపుల ఎదుట ఆటోలు బారులు తీరుతున్నాయి. గ్యాస్? ఆధారిత క్యాబ్?లు కూడా కొరత ఎదుర్కొంటున్నాయి. అర్ధరాత్రి వరకు ఆటోలు, కార్లు పంపుల ఎదుట ఎదురుచూస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. సగం ఆటోలే రోడ్లపైకి వస్తున్నాయని డ్రైవర్లు చెబుతున్నారు. దీనికితోడు గ్యాస్?కు కొందరు కిలోకు రూ.100 పైగా వసూలు చేస్తున్నారని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల్లో రుణాలు, ప్రైవేటు అప్పులతో ఆటోలు కొన్నవారు ఈఎంఐలు కట్టలేక అవస్థలు పడుతున్నారు.

# సామన్ పల్లి. గ్రామంలో.రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**మన మహతి న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం సామన్ పల్లిలో ఎంపీ డీకే అరుణమ్మ. నిధుల నుంచి రూ.5 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను బీజేపీ నేత బి.కొండయ్య ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మరిన్ని పథకాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు.

# భద్రాగిరి కి రామదాసు.... సర్వారం రామాలయంకు లాలుదాసు..



**మన మహతి న్యూస్ సుజాత నగర్**
శ్రీరామ భక్తుడు రామదాసు అయితే సర్వారం రామాలయం కు దాసుడు లాలుదాస్.. పవిత్రమైన భక్తిశ్రద్ధలతో ఆలయ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించి భక్తులందరూ తరించే విధంగా ఆల నిర్మాణం గావించారు శ్రీ శ్రీ శ్రీ లాల్ దాస్. తధానంతరం కుమారుడు రామభద్రుడు వలె ఉన్న భద్రు నాయక్ మరియు గోపా నాయక్ కుటుంబ సభ్యులు ఆలయ పునర్నిర్మాణం కోసం ప్రత్యేక కృషి చేశారు. భద్రు నాయక్ సుపుత్రుడు రిటైర్ ఐఏఎస్ కలెక్టర్ చంపాలాల్ సర్వారం రామాలయం.. సర్వాద్రి సర్వారం నామకరణం చేశారు. లాలుదాస్ మఠం(ఆలయం) ఆయన వంశస్థులు నిర్మాణం గావించి భక్తుల సౌకర్యార్థం ప్రతి శ్రీరామనవమికి పూజా కార్యక్రమాలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుంది.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి ప్రసాదం పంపిణీ



**మన మహతి న్యూస్ భద్రాద్రి**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్‌లో నిర్వహించిన శ్రీరామ నవమి సందర్భంగా సుజాతనగర్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు పానకం, పులిహోర పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్‌తో పాటు నాయకులు చింతలపూడి జగన్, పెద్దమళ్ల నరేంద్ర, అన్నపురెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, రమణ రెడ్డి, చెల్లి రవి, రాములమ్మ (నిర్మల), కార్తీక్, కృష్ణ, అమన్, సాజిత్ వెంకటేష్, రాజు, కిషోర్, శ్రీకాంత్, బానోత్ బాలాజీ నాయక్, చెరుకూరి కొండ, కత్తి కృష్ణ, ఇర్ఫాన్, నాగమౌళి, రాము, వెంకటనారాయణ, బాబా, రహీం, ఖదీర్, జమీల్, ధన్ను, భార్గవ్, నాగరాజు, సతీష్, సంగు రాజేష్, చంటి, ప్రదీప్, ఎస్ఎన్ రావు, షబ్బీర్, చిన్న నాగ, యోగేష్, కత్తి నర్సింహారావు, శివ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం.రామయ్య కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి



**మన మహతి. న్యూస్ ప్రతినిధి.**తెలంగాణలోని ప్రముఖ పుణ్య క్షేత్రం భద్రాచలంలో శుక్రవారం జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. తన సతీమణితో కలిసి స్వామివార్ల కళ్యాణాన్ని తిలకించిన ఆయన, అనంతరం భద్రాచల ఆలయ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్య క్రమంలోనూ భాగస్వాములయ్యారు.

# బాధితురాలికి.50.000వేల విలువైన జొన్న రొట్టెల మిషన్ అందజెసిన. సుబిక్ష అగ్రి ఫౌండేషన్ వారు



**మన మహతి న్యూస్. ప్రతినిధి. నారాయణపేట జిల్లా**
కృష్ణ మండలం హిందూపూర్ గ్రామానికి చెందిన రైతు ఉప్పరి భీమప్ప గత కొన్ని సంవత్సరాల కిందట అనారోగ్యంతో చనిపోయాడు ఇతనికి భార్య ఉప్పరి రాజేశ్వరి వీళ్ళకు ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు ప్రస్తుతం తనకున్న ఎకరా పొలంలో వ్యవసాయం చేసుకుంటూ పిల్లలను చదివిస్తుంది ఉప్పరి రాజేశ్వరమ్మ కుటుంబ పరిస్థితి తెలుసుకున్న సుభిక్ష అగ్రీ ఫౌండేషన్ వారు తన ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరచడానికి 50,000 విలువైన జొన్న రొట్టెల మిషన్ను ఇప్పించడం జరిగింది ఈ సందర్భంగా ఉప్పరి రాజేశ్వరమ్మ మాట్లాడుతూ నాలాంటి నిరుపేద మహిళా రైతు కుటుంబానికి అండగా నిలబడ్డ సుభిక్ష అగ్రి ఫౌండేషన్ సారు వాళ్లకు నా ధన్యవాదాలు కచ్చితంగా ఈ రొట్టెల మిషన్ ద్వారా నా ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరుచుకుంటాను నా పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో హిందూపూర్ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు అలాగే సుభిక్ష అగ్రీ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఫార్మర్ శ్యామ్ పాల్గొన్నారు

# అడవి సత్యవర్ నుండి పుంజనూర్ కి వెళ్లే రహదారికి మట్టి మరమ్మతులు

**- మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కోల్పూర్ సర్పంచ్ ముద్ర రాములు, మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం**



**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం అడవి సత్యవర్ నుండి పుంజనూర్ గ్రామానికి వెళ్లే రహదారి. కి రాష్ట్ర. మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్న ఆదేశానుసారం మట్టి రోడ్డు ప్రారంభించడం జరిగింది ఇది కార్యక్రమంలో కోల్పూర్ సర్పంచ్ ముద్రములు మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శివరామరెడ్డి, కోల్పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము, నరసింహ, మహదేవ్, బన్నప్ప, పుంజనూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహ పుంజనూర్ గ్రామస్తులు పాల్గొని మట్టి రోడ్డును ప్రారంభించరు

# గోపతండలో లాలు దాస్ మఠంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**మన మహతి న్యూస్ సుజాత నగర్**
శ్రీరామనవమి సందర్భంగా గోపతండలోని లాలు దాస్ మఠం వద్ద భక్తి శ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మన ఊరి పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై పాల్గొన్నారు. భజనలు, పూజలు, హారతులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.
ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి, వారి కుటుంబ సభ్యులందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని భగవంతుని సాక్షిగా లాలు దాస్ ఆశీర్వదించాలని మనసారా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఐక్యత, భక్తి భావాలను మరింత బలపరిచింది.

# భద్రాచలంలో అట్టహాసంగా జానకీరాముల కల్యాణం



**భద్రాద్రి:** రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అభిజిత్ లగ్నంలో మిథిలా స్టేడియంలో సీతా సమేత శ్రీరామచంద్రుడి కల్యా ణాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీరాముడు సీతమ్మ తల్లిని మనువాడే అద్భుత ఘట్టాన్ని రామభక్తులు కనులారా తిలకించి తరించారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సీతారాముల కల్యాణ వేడుకను తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అర్చకుల వేదమంత్రాలు, భక్తుల హర్షధ్వానాల మధ్య అభిజిత్ లగ్నంలో మాంగల్యధారణ కార్యక్రమం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, గీత దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు.రూ.351 కోట్లతో భూమిపూజ: ఈ కల్యాణ మహోత్స వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క, మం త్రులు వాకిటి శ్రీహరి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధికి తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు.ప్రతిఘట్టం ఆధ్యాత్మిక సాగరమే: జగాలను ఏలిన జగదేకవీరుడికి జగన్మాత సీతమ్మకు అభిజిత్ లగ్నంలో జరిగిన కల్యాణ వేడుక కమనీయమంగా సాగింది. ఈ వైభవాన్ని కనులారా తిలకించి లోకమంతా పులకించి పోయింది. భద్రాచలం దివ్యక్షేత్రంలో భక్తకోటిని నయనానందకరం చేసింది. ఉదయం 10.30 నుంచి 12.30 గంటల వరకు సాగిన కల్యాణ క్రతువులో ప్రతీఘట్టం ఆధ్యాత్మిక రస సాగరంలో ముంచెత్తింది. ప్రత్యేకంగా అలంకరించిన మిథిలా ప్రాంగణంలో తొలుత తిరు కల్యాణానికి సంకల్పం పలికి సర్వ విఘ్నాన శాంతికి ఆరాధన చేపట్టారు.వేద మంత్రోచ్చరణలు: కల్యాణానికి ఉపయోగించే సామాగ్రిని సంప్రోక్షణ చేసిన తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోకర్తధారణ చేశారు. ఇరు వంశాల గోత్రాలు పఠించి స్వామివారి పాద ప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. వేద మంత్రోచ్చరణలు మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. ఈ సమయాన్ని శుభ ముహూర్తమని జగత్ కల్యాణ శుభ సన్నివేశంగా కీర్తిస్తారు. రాముడి దోసిట తలంబ్రాలు నీలపు రాసులవుతుంటే జానకి దోసిట తలంబ్రాలు కెంపులయ్యాయి. శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవం: తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి భద్రాచలం వచ్చిన భక్త జనానికి ఎలాంటి అసౌర్యం లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌర్యం లేకుండా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ప్రత్యేకంగా సెక్టార్లు ఏర్పాట్లు చేసి తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఎండ నుంచి ఉపశమనం కలిప్రత్యేకంగా సెక్టార్లు ఏర్పాట్లు చేసి తగిన గేలా చలువ పందిళ్లు వేశారు. భక్తుల తాకిడి పెరుగుతుండటం, ప్రముఖుల రాక ఎక్కువ ఉండటంతో దాదాపు 2 వేల మంది పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఘట్టమైన శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవం శనివారం జరగనుంది.గోటి తలంబ్రాల అందజేత: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. కల్యాణం అనంతరం ప్రముఖులకు వేద పండితులు స్వామివారి గోటి తలంబ్రాలు అందజేశారు.

# శ్రీరాముడు ధర్మానికి.. సీతమ్మ పవిత్రతకు ప్రతీక

**హైదరాబాద్, మార్చి 27:** శ్రీరాముడు ధర్మానికి.. సీతమ్మ తల్లి పవిత్రతకు ప్రతీక అని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అభివర్ణించారు. భారతీయ సంస్కృతిలో రామాయణం విశిష్టమైనదని తెలిపారు. రామా యణంలో ఆదర్శ పుత్రుడు, భర్త, పురుషుడిగా నిలబడిన శ్రీరాముడిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచిం చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీతారా ంబాగ్ ఆలయం వద్ద శ్రీరామ శోభయాత్రను గవర్నర్ జెండా ఊపి ప్రారంభి ంచారు.అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి నగరంలో శ్రీరామ శోభాయాత్ర, కల్యాణోత్సవం విశేషంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. శోభాయాత్ర భక్తుల ఐకమత్యానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. శోభాయాత్రలో పాల్గొనే భక్తుల ఆధ్యాత్మికత ఉత్సాహం.. నగర వాతావరణాన్ని ఆధ్యాత్మిక భావనలో నిలుపుతుందని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చెప్పారు.



సీతారాంబాగ్‌లో ప్రారంభమైన శ్రీరామ శోభాయాత్ర రాత్రి 10 గంటలకు సుల్తాన్ బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాల వద్ద ముగుస్తుంది. ఈ శోభాయాత్ర జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇప్పటికే నగర సీపీ సజ్జనార్ తెలిపారు. దాదాపు 3 వేల మందితో పటిష్టమైన బందోబస్తు మధ్య ఈ యాత్ర సాగనుంది. దాదాపు లక్ష మంది భక్తులు ఈ శోభాయాత్రలో పాల్గొనున్నారు. ఈ యాత్ర సాగే ప్రాంతంలో సీసీ టీవీ కెమెరాలు, డ్రోన్ల పహారాలో ఈ యాత్ర కొనసాగుతోంది.

# శోభాయాత్ర వేళ.. సీపీ వార్నింగ్



**హైదరాబాద్, మార్చి 28:** నగరంలో జరిగే శ్రీరాముడి శోభాయాత్రకు పోలీస్ శాఖ వైపు నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు సీతారాంబాగ్ ఆలయం నుంచి ఈ శ్రీరాముడి శోభాయాత్ర ప్రారంభమవుతుందన్నారు. రాత్రి 10 గంటల వరకు ఈ యాత్ర ముగించేలా రూట్ ప్లాన్ సిద్ధం చేసినట్లు వివరించారు.ఇప్పటికే శోభాయాత్ర జరిగే మార్గాలను పలు శాఖల అధికారులతో కలిసి పరిశీలించామన్నారు. శోభాయాత్ర జరిగే తీరును డ్రోన్లు, సీసీ టీవీ కెమెరాలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. దాదాపు 3 వేల మంది సిబ్బందితో ఈ శోభాయాత్రకు భద్రతను ఏర్పాటు చేశామని చెప్పారు. పిక్ పాకెటర్స్‌పై నిఘా కోసం క్రైమ్ టీమ్‌లు ఏర్పాటు చేశామన్నారు.షీ టీంలు కూడా శోభాయాత్ర వెంట ఉంటాయన్నారు. ఈ శోభాయాత్ర వేళ.. వివాదాస్పద వ్యాఖ్యలు కానీ, రెచ్చగొట్టే వ్యాఖ్యలు కానీ చేయ వద్దని ప్రజలకు సూచించామన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర ప్రజలకు ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో జరిగిన తప్పిదాలు ఈసారి జరగకుండా ఉండే విధంగా తగిన జాగ్రత్తలు చేపట్టామని నగర సీపీ వీసీ సజ్జనార్ వెల్లడించారు.

# తెలంగాణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఆటల పోటీలు.. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా..!

**హైదరాబాద్ :** రాజకీయ నాయకులు అంటే.. నిత్యం ప్రజల్లో తిరుగుతూ.. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తా రు. ప్రతిపక్షాలపై అధికార పక్షం.. అధికార పక్షంపై ప్రతిపక్షాలు.. తీవ్ర విమర్శలు గుప్పిం చుకుంటారు. ప్రారంభోత్సవాలు, సంక్షేమ పథకాల అమలు, శంకుస్థాపనలు, రాజకీయ సభ లు, సమావేశాలతో బిజీ బిజీగా గడుపుతూ ఉం టారు. తమ ఇంటికి వచ్చిన నియోజకవర్గ ప్రజ లను కలుస్తూ.. వారి సమస్యలను తెలుసుకుని తీర్చుతూ ఉంటారు. ఉదయం లేచిన దగ్గరి నుంచి రాత్రి పడుకునే వరకు ఫుల్ బిజీగా ఉం టారు. అయితే అలా బిజీ బిజీ లైఫ్ గడిపే ప్రజా ప్రతనిధులకు ఆటల పోటీలు నిర్వహించాలని.. రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఈ నెల 28, 29వ తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలం గాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.. గురువారం శాసనసభలో ప్రకటించారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం వేదికగా తొలి విడత లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్--2026 నిర్వహించనున్నట్లు తెలిపారు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక



కమిటీని కూడా ఏర్పాటు చేశారు. కమిటీ ఛైర్మన్‌గా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. కో ఛైర్మన్‌గా క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని నియమించారు. అదే సమయంలో రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇలాంటి ఆటల పోటీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నిర్వహించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ కమిటీకి కన్వీనర్‌గా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సహా మరో 13 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. గురువారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమావేశమైన ఈ కమిటీ.. ప్రజా ప్రతినిధులకు నిర్వహించనున్న పోటీల నిర్వహణపై సమీక్ష చేపట్టింది. ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 3:30 గంటలకు ఎల్బీ స్టేడియంలో క్రీడలు ప్రారంభం కానున్నట్లు కమిటీ స్పష్టం చేసింది.ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించడంతోపాటు.. రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని నింపడం కోసమే ఈ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ కమిటీ ఛైర్మన్, మంత్రి జూపల్లి కృష్ణారావు.. కో ఛైర్మన్ మంత్రి వాకిటి శ్రీహరి తేల్చి చెఎమధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొంా్వరు. అంతకుముందు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి స్పోర్ట్స్ కిట్‌ను అందించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రులు.. ఈ నెల 28, 29వ తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్--2026 ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.


# మరోసారి తీన్మార్ మల్లన్న పాదయాత్ర.. జూన్ 2 నుంచి ప్రారంభం, రూట్ మ్యాప్ రెడీ

**హైదరాబాద్, మార్చి 28:** రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు రాజ్యాధికారం తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ని స్థాపించిన తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్).. మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే సభలు ఏర్పాటు చేసి.. బీసీల హక్కులు, అధికారాలు, రాజకీయ చైతన్యం కోసం పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లన్న.. ఇక రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ వ్యాప్తంగా భారీ పాదయాత్రను నిర్వహించనున్నట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ తాజాగా వెల్లడించింది.జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని.. తీన్మార్ మల్లన్న పాదయాత్ర చేపట్టనున్నట్లు టీఆర్పీ ప్రకటించింది. బీసీలకు, వెనుకబడిన తరగతులకు రాజ్యాధికారం



కల్పించడం కోసమే.. ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి. ఇక రాష్ట్రవ్యాప్త పాదయాత్ర కోసం ఇప్పటికే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలో బీసీలకు సామాజిక న్యాయం, రాజకీయ హక్కులు, అధికారంలో బీసీలకు భాగస్వామ్యం కల్పించడమే ధ్యేయంగా తీన్మార్ మల్లన్న సుదీర్ఘ పాదయాత్ర కొనసాగనుందని పార్టీ వర్గాలు తెలిపాయి. గతంలో ఎమ్మెల్సీ కాకముందు తీన్మార్ మల్లన్న పాదయా త్ర చేశారు. అయితే అప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కాకుండా.. తీన్మార్ మల్లన్న పాదయాత్ర కొన్ని ప్రాంతాలకే పరిమితం అయింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు చేపట్టనున్న పాదయాత్రను. రాష్ట్రం మొత్తం తిరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ పాదయాత్ర ఒక ప్రదర్శన లాగా మాత్రమే కాకుండా.. క్షేత్రస్థాయిలో వెనుకబడిన వర్గాలకు మద్దతు కల్పించే ఒక వేదికగా నిలవనుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.ప్రతీ గ్రామంలో పర్యటించి.. బీసీల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా.. వెనుకబడిన తరగతుల రాజకీయ సాధికారతకు కావాల్సిన మద్దతును కూడా తీన్మార్ మల్లన్న కూడగట్టనున్నారు. ఇప్పటికే పాదయాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్ సిద్ధం అయినట్లు తెలుస్తోంది. అయితే ఏ జిల్లా నుంచి పాదయాత్ర ప్రారంభం కానుంది.. ఏయే దశల్లో సాగుతుంది అనే పూర్తి వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నట్లు టీఆర్పీ వర్గాలు తెలిపాయి.

# శ్రీరామనవమి వేడుకల్లో అపశృతి.. వేముల వీరేశంకు తప్పిన ప్రమాదం



**నల్లగొండ, మార్చి 27:** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశంకు( తృటిలో ప్రమాదం తప్పింది. కేతేపల్లి మండలం బండపాలెంలో శ్రీరామనవమి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. శ్రీసీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదిక అకస్మాత్తుగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు ఈ వేడుకల్లో పాల్గొని వెళ్లిన కొద్దిసేపటికే ఈ ప్రమాదం జరిగింది. సీతారాముల కల్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఇలాంటి సమయంలో వేదిక కూలడంతో భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ఈ అపశృతి జరిగిందంటూ తీవ్రంగా విమర్శించారు.

# శోభాయాత్ర సందర్భంగా హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, మార్చి 27:** శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పోలీసులు వెల్లడించారు. శుక్రవారం ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు పలుచోట్ల ట్రాఫిక్ డైవర్షన్లు ఉంటాయని తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని వాహనదారులకు పోలీసులు సూచించారు. శ్రీరాముని శోభాయాత్రలో మూడు వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ శోభయాత్ర సీతారాంబాగ్‌లో ప్రారంభమై.. సుల్తాన్ బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాల వద్ద ముగియనుంది. శోభాయాత్రలో అడుగడుగునా సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.



శోభాయాత్ర నేపథ్యంలో నగరవాసులు తమ ప్రయాణాలకు సంబంధించిన ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు. అనవసరమైన జాప్యాన్ని నివారించేందుకు ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని వాహనదారులకు స్పష్టం చేశారు. ట్రాఫిక్ ఆంక్షలు పాటిస్తూ తమకు సహకరించాలని పేర్కొన్నారు.

# సూర్యుడి భగభగ మండిపోతున్న ఎండలు క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, మార్చి 28:** సూర్యుడి భగభగతో ఎండలు మండిపోతున్నా యి. రాష్ట్రంలో మార్చి నెలలోనే ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఉదయం 10 గంటలు దాటితే బయ టకు రాలేని పరిస్థితి. ఇప్పుడే ఇలా ఉంటే ఏప్రి ల్, మే నెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

రాష్ట్రంలో వేసవి ఆరంభంలోనే ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. 34 నుంచి 38 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఆరు బయట కాలు పెట్టాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఎండల వల్ల మధ్యాహ్నం 12 గంటల నుంచి 3గంటల వరకూ రహదారులపై జనసంచారం తక్కువగా కనిపిస్తోంది. అత్యవసరమైతేనే పగటిపూట ప్రయాణాలు చేస్తున్నారు. వచ్చే



రెండు నెలల్లో ఎండలు తీవ్రంగా ఉండే అవకాశాలు ఉన్నాయని అంచనాలు వెలువడుతున్నాయి. ఈసారి వేసవి సీజన్ మరింతగా ఠారెత్తి ఓస్తుందని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.సూర్యుడి ఏప్రిల్ రాకముందే రాష్ట్రంలో వడగాలులు: రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఇంకా ఏప్రిల్ రాకముందే వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేస్తోంది. గురువారం కృష్ణా జిల్లా పెనమలూరులో వడగాలులు వీచినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. తాజా అంచనాల ప్రకారం నేడు రాష్ట్రంలోని 9 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశముందని ఉందని అన్నారు. అలాగే మరో 32 మండలాల్లో వేడి గాలులు వీచే అవకాశం ఉందని అన్నారు.తీవ్ర ప్రభావం చూపే మండలాలు: పోలవరం జిల్లా చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం, పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం కురుపాం మండలాలు, తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ, కాకినాడ జిల్లా జగ్గంపేట, ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో అవకాశముందని పేర్కొన్నారు.ఎన్టీఆర్, విజయనగరం, ఏలూరు పార్వతీపురం మన్యం, పోలవరం, కృష్ణా, తూర్పుగోదావరి, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో మండలంలో వడగాలులు ప్రభావం ఉండే అవకాశం ఉందని అన్నారు. 10 జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల మధ్యలో నమోదు అవుతాయని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేస్తోంది. శనివారం ముందన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుని ధరిస్తున్నారు. ఇక విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు ఎండలోనే ప్రమోదైతే దానిని అపాయం జోన్?లో ఉన్నట్లు 42 నుంచి 54 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదైతే దానిని 'మరింత అపాయంగా అవేర్ డిజిటల్ ప్లాటుఫాంలో గుర్తిస్తారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com